



తలారి కిషన్ (ఫైల్)

పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించిన మృతుడి భార్య, కుమారులు

కానిస్టేబుల్ కొట్టాడని యువకుడి ఆత్మహత్య

- ఆర్థిక ఇబ్బందులే కారణమంటూ తొలుత ఫిర్యాదు
- సూసైడ్ నోట్ దొరకడంతో బయటపడ్డ విషయం

అల్లాదుర్గం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): పోలీసు కానిస్టేబుల్ అకారణంగా కొట్టాడని మనస్తాపం చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక సమస్యలతోనే అఘాయిత్యానికి పాల్పడ్డాడని కుటుంబసభ్యులు సహా అంతా భావించగా.. అతని ద్విచక్రవాహనంలో దొరికిన సూసైడ్ నోట్‌తో అసలు విషయం బయటపడింది. మెదక్ జిల్లా అల్లాదుర్గం పరిధి రాంపూర్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, బాధిత కుటుంబం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాంపూర్‌కు చెందిన తలారి కిషన్ (32) తన ఫోన్ పోయిందని రెండు రోజుల క్రితం అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచారణ చేస్తామని చెప్పి పంపారు. అయితే, తమ గ్రామంలోని ఎస్సీ సామాజిక భవనం వద్ద బుధవారం సాయంత్రం కిషన్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు కిషన్‌ను తొలుత జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి, అక్కడి నుంచి సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కిషన్ మరణించాడు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని కిషన్ భార్య రేణుక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో కిషన్ మరణవార్త విని హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వచ్చిన అతని సోదరుడు ప్రభాకర్‌కు కిషన్ ద్విచక్రవాహనంలో గురువారం సూసైడ్ నోట్ దొరికింది. సాయిలు అనే కానిస్టేబుల్ కొట్టడం వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నానని అందులో రాసి ఉంది. దీంతో కిషన్ కుటుంబసభ్యులు గురువారం సాయంత్రం అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. సీఐ, ఎస్సై న్యాయం చేస్తామని హామీ ఇచ్చినా ఆందోళన విరమించలేదు. చివరికి మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ ఫోన్ కాల్‌లో ఇచ్చిన హామీతో శాంతించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.





భక్తిశ్రద్ధలతో ఛట్ పూజలు

బొల్లారం మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో నివాసం ఉండే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు గురువారం ఛట్ పూజలు ఘనంగా జరుపుకున్నారు. బొల్లారంలోని సూర్య భగవాన్ ఆలయం వద్ద నిర్వహించిన పూజలకు ఒడిషా, బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు చెందిన ప్రజలు వేల సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం తమ నివాసాల్లో పూజలు, పండుగ జరుపుకున్న ప్రజలు సాయంత్రం ఆయలం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలకు తరలివచ్చారు. కోనేటిలో స్నానాలు చేసి చెరుకుగడలు, పూజ సామగ్రితో ఊరేగింపు నిర్వహించారు. ఛట్ పూజల కోసం అవసరమయ్యే చెరకు గడలను స్థానిక నాయకులు పోటీలు పడి పంపిణీ చేశారు.

-జిన్నారం, నవంబరు, 7 (ఆంధ్రజ్యోతి)

హాస్టళ్లు అద్దె భవనాల్లో.. తరగతులు ఆన్‌లైన్‌లో.. ఇదీ సంగారెడ్డి మెడికల్ కాలేజీలో పరిస్థితి! ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వైద్య కళాశాలలో పాఠాలు చెబుతామంటే తరగతి గదులు లేవు. మెడికోలకు వసతి కల్పించడానికి హాస్టళ్లు లేవు. ఇప్పటికే రెండు బ్యాచ్‌లు నడుస్తుండగా.. ఇటీవలే మూడో బ్యాచ్ అడ్మిషన్లు పూర్తయ్యాయి. ఒక బ్లాక్ బిల్డింగ్ నిర్మాణం పూర్తవగా.. మూడు, రెండో ఏడాది ఎంబీబీఎస్ తరగతులు నిర్వహిస్తున్నారు. కొత్తగా వచ్చిన బ్యాచ్‌కు తరగతి గదులు అందుబాటులో లేక ఆన్‌లైన్‌లోనే క్లాసులు చెప్తున్నారు. మూడు బ్యాచ్‌లకూ అద్దె భవనాల్లోనే వసతి కల్పిస్తున్నారు.



సంగారెడ్డిలో అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం

అద్దె భవనాల్లో హాస్టళ్లు.. ఆన్‌లైన్‌లో తరగతులు!!

- అసంపూర్తిగా మెడికల్ కాలేజీ నిర్మాణాలు
- బిల్లులు రాక నిలిచిన పనులు
- భవనాలు అందుబాటులోకి రాక బోధనపై ప్రభావం
- మెడికోల వసతికి ఇబ్బందులు

సంగారెడ్డి అర్బన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల, హాస్టల్ భవనాల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో చివరి దశకు వచ్చిన భవనాలు అందుబాటులోకి రాకుండాపోయాయి. చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తేనే మిగిలిన పనులు పూర్తిచేసి అప్పగిస్తామని, అప్పటి వరకు పనులు ముట్టుకునేది లేదని కాంట్రాక్టర్ తేల్చిచెప్పినట్టు తెలిసింది. ఫలితంగా వైద్య విద్యార్థులకు తరగతులు చెబుదామంటే తరగతి గదులు సరిపోక ఆన్‌లైన్‌లో పాఠాలు చెప్పాల్సిన దుస్థితి నెలకొంది. ఇక వసతి కోసం అద్దె భవనాలే దిక్కయ్యాయి. ఇందుకోసం ప్రతీ నెల రూ. లక్షల్లో వెచ్చించాల్సి వస్తున్నది.

మూడో బ్యాచ్ వచ్చినా..

గత ప్రభుత్వ హయాంలో 2022లో సంగారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల 150 సీట్లతో మంజూరైంది. పక్కా భవనాలు నిర్మించడానికి సమయం లేకపోవడంతో తొలి బ్యాచ్ వైద్య విద్యార్థులకు బీసీ స్టడీసర్కిల్ భవనంలో, విద్యార్థినులకు మహిళా ప్రాంగణంలో హాస్టల్ వసతి

మిగతా 8వ పేజీలో..

రెండు రోజుల్లో 1.43 లక్షల ఇళ్లకు స్టిక్కర్లు

- కొనసాగుతున్న సమగ్ర సర్వే సన్నాహాలు
- 1,571 బ్లాకులు, 1,724 మంది ఎన్యుమరేటర్లు
- పర్యవేక్షణకు 186 మంది సూపర్‌వైజర్లు



మెదక్‌లో ఓ ఇంటికి సర్వే స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు

మెదక్, నవంబరు 7, (ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. ఎన్యుమరేటర్లు ఇళ్లకు స్టిక్కరింగ్ చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 2,21,614 ఇళ్లకు గానూ ఇప్పటివరకు 1,43,080 ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. కులగణన సర్వే శనివారం నుంచి ప్రారంభం కానుంది. సర్వేలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్ రావు, సునీతా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికార కాంగ్రెస్ నేతలు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు జయచంద్రారెడ్డి, రమాదేవి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొంటున్నారు. ఈ సర్వేను ఈ నెల 9న ప్రారంభించి 15 రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇంటి నెంబరు, ఇంటి యజమాని పేరు నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో ఒక్కో ఎన్యుమరేటర్‌కు 150 ఇళ్లు కేటాయించారు. ఐతే గతంలో ఒకే ఇంట్లో నివసించిన ఉమ్మడి కుటుంబాలు కాస్తా విడిపోయి, ఇళ్లను విభజించడంతో కుటుంబాల సంఖ్య కూడా పెరుగుతోంది. స్టిక్కరింగ్ అనంతరం ఇళ్లు, వాటిలో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య జాబితాను సిద్ధం చేస్తారు. అనంతరం ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. 9వ తేదీ నుంచి ప్రారంభమయ్యే రెండో దశలో 75 ప్రశ్నలు అడిగి తెలుసుకోనున్నారు. ఈ వివరాలు కంప్యూటర్‌లో నమోదు చేస్తారు. ఎన్యుమరేటర్లు

మిగతా 8వ పేజీలో..

పకడ్బందీగా సర్వే చేయాలి : మెదక్ కలెక్టర్



తూప్రాన్ పట్టణంలో సర్వేను పరిశీలిస్తున్న మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

తూప్రాన్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): సమగ్ర సర్వేను పక్కాగా చేపట్టాలని మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. తూప్రాన్ పట్టణంలో సమగ్ర ఇంటింటి సర్వేను గురువారం ఆయన పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వే నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. పొరపాట్లు జరిగితే మళ్లీ మొదటి నుంచి సర్వే నిర్వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కమిషనర్ గణేశ్‌రెడ్డి, మేనేజర్ రఘువరన్, ఆర్‌ఐ నాగరాజు, తహసీల్దార్ విజయలక్ష్మి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్‌గుప్తా, కౌన్సిలర్లు భగవాన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన తూప్రాన్ పట్టణ పరిధిలోని రావెల్లి సొసైటీ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు.

కాలంచెల్లిన కాంటాలతో మాయ!

శివంపేటలో రైస్‌మిల్లుపై కేసు

పుల్‌కల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): చౌటకూర్ మండలం శివంపేట గ్రామ శివారులోని శ్రీసాయి వీరభద్ర రైస్‌మిల్లుపై తూనికలు, కొలతల శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. కాలపరిమితి ముగిసిన ధర్మకాంటాపైనే తూకం వేస్తుండటం అధికారుల తనిఖీల్లో వెలుగులోకి రావడంతో చర్యలు చేపట్టారు. తూనిఖలు, కొలతల శాఖ జిల్లా అధికారి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం పుల్కల్, చౌటకూర్ మండలాల్లోని రైస్‌మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తనిఖీలు చేపట్టారు. శివంపేట శివారులోని శ్రీసాయి వీరభద్ర రైస్‌మిల్లులో ధర్మకాంటా (వేబ్రిడ్జి) కాలపరిమితి రెండు నెలల క్రితమే ముగిసినట్లు గుర్తించారు. రెన్యూవల్ చేసుకోకుండా తూకం వేస్తుండడంతో రైస్‌మిల్లుపై కేసు నమోదు చేశారు. రెన్యూవల్ చేసుకునేంత వరకు ధర్మకాంటాపై తూకం వేయకూడదని రైస్‌మిల్ యాజమాన్యానికి సూచించారు. గొంగ్లూరులో డీసీఎంఎస్, పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని 300 కేజీల కాంటాలను తనిఖీలు చేశారు. చిన్న కాంటాల పనితీరు బాగానే ఉన్నదని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడూ రైతులు తూకం వేసే కాంటాను గమనిస్తుండాలని రైతులకు సూచించారు. తూకాల్లో మోసాలకు పాల్పడేవారిపై ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.



రైస్‌మిల్లులో కాంటాను తనిఖీ చేస్తున్న తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి అనిల్‌కుమార్

రైతులు ఇబ్బందిపడొద్దు : సంగారెడ్డి కలెక్టర్



మల్కాపూర్‌లో వడ్లను పరిశీలిస్తున్న సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి

కొండాపూర్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి అధికారులను ఆదేశించారు. మల్కాపూర్‌లో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. రైతులు వడ్లను ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు. ఆమె వెంట తహసీల్దార్ అనిత, ఏఎంసీ చైర్మన్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో గణేష్, సొసైటీ చైర్మన్ పవన్ తదితరులు ఉన్నారు.

సర్వే స్టిక్కరింగ్ పరిశీలన

కొండాపూర్/సదాశివపేట: కొండాపూర్ మండలం తొగర్‌పల్లి, సదాశివపేట పట్టణంలో కొనసాగుతున్న సర్వేను కలెక్టర్ క్రాంతి పరిశీలించారు. అధికారులను అడిగి సర్వే వివరాలను తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రజలతో మాట్లాడి సర్వే వివరాలను సర్వే సిబ్బందికి తెలపాలని కోరారు. కార్యక్రమంలో సదాశివపేట తహసీల్దార్ కె.సరస్వతి, మున్సిపల్ ఇంజనీర్ ఏ.రాజేష్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ఎజెండా

- ప్రమాదాలు జరిగితే 15 నిమిషాల్లో వైద్యం అందేలా ఆసుపత్రుల ఏర్పాటు
- వట్‌పల్లిలో 30 పడకల ఆసుపత్రి, డయాలసిస్ సెంటర్
- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణానికి నిధులు
- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

అల్లాదుర్గం/వట్‌పల్లి, నవంబరు 7. (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తున్నది వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. వట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొప్పుల లక్ష్మీశేషారెడ్డి, పాలకవర్గం సభ్యులతో ఆయన గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య, విద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. హైవేపై ప్రమాదాలు జరిగితే బాధితులకు 15 నిమిషాల్లో వైద్యం అందేలా 8-10 కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. అందోలులో నర్సింగ్ కళాశాల, వట్‌పల్లిలో 30 పడకల ఆసుపత్రి, 5 పడకల డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. వట్‌పల్లిలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణానికి కృషిచేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం కోసం ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రూ. 152 కోట్లు, పంచాయతీరాజ్ నుంచి రూ. 100 కోట్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్నట్టు మంత్రి తెలిపారు. పార్టీలకతీతంగా ప్రతీ పేదకుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. నూతన పాలకవర్గం వట్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, లింగాయత్ సమాజం రాష్ట్ర అధ్యక్షుడు పి.సంగమేశ్వర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, నాయకులు వినయ్‌గౌడ్, విశ్వాస్, శ్రీకాంత్‌రెడ్డి, వట్‌పల్లి, అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌జోషి, శేషారెడ్డి, దిగంబర్‌రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వట్‌పల్లి ఏఎంసీ పాలకవర్గ సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

నెలాఖరు లోపు నర్సింగ్ కళాశాల తరగతులు

జోగిపేట, నవంబరు7 (ఆంధ్రజ్యోతి): నెలాఖరు లోపు అందోలు పట్టణంలో నూతన నర్సింగ్ కళాశాల తరగతులు ప్రారంభిస్తామని వైద్య, ఆరోగ్య శాఖా మంగత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. అందోలు పట్టణంలో కొనసాగుతున్న నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే అందోలుకు నర్సింగ్ కళాశాల, 150 పడకల ఆస్పత్రిని సాధించానని, ఆరు నెలల్లోనే కళాశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. నెలాఖరు లోపు భవనాలను ప్రారంభానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం, కస్తూర్బా పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను కూడా పరిశీలించారు. ఆయన వెంట, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్మోహన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, ఆర్డీవో పాండు, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, చిట్టిబాబు, శంకర్, నాయకులు ప్రవీణ్, రవి, రాములు తదితరులు ఉన్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి 2.45,6.30,9.45
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15
తారకరామ 70 - కాచిగూడ 11.15,2.15
భుజంగ - జీడిమెట్ల 11.00,6.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.30
విజేత - బోరబండ 11.00,6.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,1.00,6.00,11.00
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.35,4.30,7.25,10.35
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.20,4.25,7.15
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00,1.45,7.55,10.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.30,8.15
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,2.00,7.55
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,5.10,10.55
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 11.00,5.00,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 2.30,5.15,10.40
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.00,8.25,11.00
PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 11.10,8.05
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.50,2.35,7.55
PVR ప్రెస్మ్ మాల్ - గచ్చిబౌలి 11.15,5.15
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.40
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.50
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.10,7.40
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00,7.30
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,7.30
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00,8.15
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.25,7.50
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.15,8.00
Cinepolis సుధా - శాలిబండ 12.00,4.50
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.30,11.00
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.25,4.45,7.40,10.45
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.30,4.20,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.35,7.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,4.30,7.30,10.45
రాధిక - కాప్రా 10.50,4.30,7.35
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.35,10.20
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,1.40,10.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,10.40
సినిమాస్ - బాలానగర్ 2.00,10.40
సినిమాస్ - చందానగర్ 2.00,10.40
సినీటౌన్ - మియాపూర్ 2.30pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.30pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30,4.30
మూవీటైమ్ - అమీర్‌పేట్ 11.00,4.30,10.00
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 9.30,3.30,8.00,10.55
సైమాల్ - సనత్‌నగర్ 11.00,10.00
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
షోషిమోషా - చింతల్ 2.45pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.40
దీపిక - సికింద్రాబాద్ 11.15,2.00,7.50
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 11.00,5.00,11.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.40,4.35,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,1.55

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,9.45
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 2.00pm
వెంకటరమణపద్మావతి - కాచిగూడ

GLOBAL CINEMAS RELEASE

నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 2.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.15pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20am
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.25pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.55pm
PVR గలేరియా - పంజాగుట్ట 1.15pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 4.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.40pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.50pm
PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 1.15pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.45pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.50pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 5.00pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.25pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.50pm
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.10pm
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 5.10pm
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.40am
Cinepolis సుధా - శాలిబండ 5.10pm
సత్యం - అమీర్‌పేట్ 4.25pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.25am
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.45pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10pm
సినిమాస్ - బాలానగర్ 5.10pm
సినిమాస్ - చందానగర్ 2.00pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30pm
మూవీటైమ్ - అమీర్‌పేట్ 1.45pm
సైమాల్ - సనత్‌నగర్ 10.30am
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30am
మూవీమ్యాక్స్ - మౌలాలి 7.20pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,4.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.25pm

GLOBAL CINEMAS RELEASE

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30am
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am

SUCHIN CINEMAS LLP thru NTR Cinemas

నేడే బ్రహ్మాండమైన విడుదల



శ్రీసాయిరాజ 70 - ముషీరాబాద్ 11.30,2.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,8.20
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 7.05pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 8.00pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.00,10.55
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 2.10,7.55
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.40,10.40
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 4.35pm
PVR ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి 4.50pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 8.00pm
PVR ప్రెస్మ్ మాల్ - గచ్చిబౌలి 11.00pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.30pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 2.00pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.20,7.40
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.05,10.50
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.35pm
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.40pm
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00pm
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.50pm
Cinepolis సుధా - శాలిబండ 11.10am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.25pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.25pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.45pm
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50pm
సినిమాస్ - బాలానగర్ 4.30pm
సినిమాస్ - చందానగర్ 4.30pm
సినీటౌన్ - మియాపూర్ 4.05pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.10pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15pm
మూవీటైమ్ - అమీర్‌పేట్ 4.30pm
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 5.15pm
సైమాల్ - సనత్‌నగర్ 1.30pm
లక్ష్మీకళ - మూసాపేట్ 6.20pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 4.45pm
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 5.05pm

MYTHRI MOVIE DISTRIBUTORS

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 6.00pm

PARAM JYOTHI FILMS

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

GEETHA FILM DISTRIBUTORS

నేడే బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.25am
ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.20pm

ANWIKA ARTS - 9246547212

నేడే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,6.30
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.30am
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15pm

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 2.15pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.00am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.40pm

NTR CINEMAS

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.15

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR గలేరియా - పంజాగుట్ట 10.30,1.20
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.50am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45am

ONE MEDIA thru GANESH BHARI 9295609333

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm
PVR గలేరియా - పంజాగుట్ట 1.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 8.00pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.40pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
INOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.50pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.20am
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.50pm

నేడే బ్రహ్మాండమైన విడుదల



రెండు నెలల క్రితం అదృశ్యమైన

మహిళ హత్య

● పోలీసులు దర్యాప్తుతో వెలుగులోకి..
● అదుపులో ముగ్గురు అనుమానితులు

నర్సాపూర్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): రెండు నెలల క్రితం అదృశ్యమైన ఓ మహిళా నల్లవల్లి అటవీ ప్రాంతంలో హత్యకు గురైన ఘటన నర్సాపూర్ పరిధిలో వెలుగుచూసింది. సీఐ జాన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. రెండు నెలల క్రితం మండల పరిధి ఎల్లరెడ్డిగూడతండాకు చెందిన శాంత(40) నర్సాపూర్‌కు కూరగాయల కోసం వెళ్లి అదృశ్యమైంది. అప్పట్లో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు మహిళ అదృశ్యంగా కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. దర్యాప్తులో భాగంగా గురువారం ముగ్గురు అనుమానితులను పట్టుకుని విచారించగా హత్య గురైనట్లు తెలిసింది. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి అటవీప్రాంతంలో హత్య చేసి అక్కడే వదిలేసివచ్చినట్లు నిందితులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అక్కడ మృతురాలి దుస్తులు మాత్రమే లభించాయి. ఎల్లరెడ్డిగూడతండాకు చెందిన నిందితులు అరుణ, కొండాపూర్‌కు చెందిన వెంకటయ్య, శ్రీనివాస్‌ను పోలీసులు అదుపులో తీసుకుని హత్యకు గల కారణాలను విచారిస్తున్నారు. పూర్తి వివరాలు శుక్రవారం తెలుపుతామని సీఐ పేర్కొన్నారు.

ఎండు గంజాయి స్వాధీనం, ఒకరి అరెస్టు

నారాయణఖేడ్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): బైక్‌పై ఎండు గంజాయిని రవాణా చేస్తూ ఒకరు పట్టుబడ్డారు. టాస్క్‌ఫోర్స్ సీఐ శంకర్ తెలిపిన వివరాలు ప్రకారం.. అబ్బెంద సమీపంలోని పెట్రోల్‌బంక్ వద్ద గురువారం తెల్లవారుజామున వాహనాలను తనిఖీ చేస్తుండగా, కిషన్‌నాయక్ తండాకు చెందిన కర్రగోపాల్ బైక్‌పై వస్తుండగా తనిఖీ చేశారు. అతడి వద్ద లభించిన 1.102 కిలోల ఎండు గంజాయి, ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.


విజయవంతమైన 7వ వారం
సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.30,2.30,6.00,9.30
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.00pm

విజయవంతమైన 2వ వారం

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
AMB ఏ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.10,1.15,4.15,7.30,10.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,1.15,4.10,7.20,10.35
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.25,2.25,7.55,10.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,7.40,11.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.00,4.00,7.40,11.10
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.30,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,4.10,7.40,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 10.10,12.30,4.00,7.05,10.35
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.10,1.35,7.40,11.10
PVR పీవీఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.10,7.40,11.10
PVR పీవీఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.00,1.30,4.05,7.35,11.05
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 10.00,7.35,11.05
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 10.10,7.40,11.10
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.10,1.15,7.35,11.05
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.35,3.10,6.45,10.20
NOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.25,6.15,10.20
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.15,2.50,6.25,10.00
NOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.35,3.10,6.45,10.20
NOX ఐతోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.35,3.10,6.45,10.20
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,10.50
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.15,4.20,10.50
మంత్రామాల్ - అత్తాపూర్ 10.15,12.50,4.20,11.20
సుధా - శాలిబండ 10.30,7.55
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.15,12.55,4.20,10.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఆర్.సి.పురం 10.25,1.40,4.30,7.40,10.45
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.25,1.40,4.30,7.40,10.45
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.20,1.25,4.30,7.35,10.40
ఏషియన్ రాధిక - కాప్రా 10.30,4.35,7.40,10.45
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30,4.30,7.35,10.30
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.15,1.35,4.35,7.30,10.40
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.10,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 10.10,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 10.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.10,4.20,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,4.20,10.50
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30,7.30,10.30
మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,7.30,10.55
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 10.30,4.30,10.30
సిటీమాల్ - పటేల్‌నగర్ 4.30,10.45
టివోలి - సికింద్రాబాద్ 10.20,4.30,10.50
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.50,1.50,4.50,7.50,10.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.30
లక్ష్మికళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి 8.45,12.00,3.15,6.30,9.45
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.15,1.35,4.35,7.30,10.40
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.20,4.50,7.30,11.00
వెంకటేశ్వర ప్రసాద్ - కాచిగూడ 2.00,9.00
తారకరామ - కాచిగూడ 6.00pm
అంజలి 70 - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
తాళ్లూరి ఎ/సి - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీవెంకటేశ్వర - ఖైరతాబాద్ 11.15,6.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.30,6.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
SVC శివశక్తి 70 - కాప్రా 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.15
శ్రీలక్ష్మి క.మం. ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.00,6.00,9.00
వైజయంతి 70 - నాచారం 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.30,6.50
సూపర్ 70 - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
సాయిరంగ 70ఎంఎం - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.30
సాయిరాం - మల్కాజ్‌గిరి 11.30,6.30
గణేష్ 70ఎంఎం - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శెట్టి సినిమాస్ - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
తమిళ్ వర్షన్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.10pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.10pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40pm
PVR ప్రెస్టేజ్‌మాల్ - గచ్చిబౌలి 1.35pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.15pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.30pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 7.40pm
సుధా - శాలిబండ 11.10pm
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.55pm
GLOBAL CINEMAS RELEASE



కల్హేర్, మార్డి రహదారిలో కమ్ముకున్న పొగమంచు

వింటర్.. వ్యాధులు ఎంటర్!

● ఉదయం వేళల్లో మంచు
● రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత
● వ్యాధులు ప్రబలే అవకాశం
● అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

చిన్నకోడూరు, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం వేళల్లో మంచు కురుస్తూ, సాయంత్రం వేళల్లో చల్లని గాలులు విస్తుండటంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. చలికాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో పాటు, ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారికి చలి తీవ్రత కారణంగా ఇబ్బందులు ఎదురవుతాయి. చిన్న పిల్లలు, వృద్ధులపై చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వివిధ రుగ్మతలు ఉన్నవారు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

ఇలా చేస్తే మేలు..

చలికాలంలో చర్మం తెల్లగా పొడిబారకుండా ఉండటానికి గ్లిజరిన్ సబ్బులను వాడితే, చర్మం మృదువుగా ఉంటుంది. వేడి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారుతోంది. అందువల్ల గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి. చలికాలంలో చర్మం పొడిబారడం, పాదాలు పగలడం ఎక్కువగా ఉంటుంది. గోరు వెచ్చని నీటితో కాళ్లు, చేతులు, పాదాలను శుభ్రంగా కడుక్కోని, పొడి గుడ్డతో శుభ్రంగా తుడిచి వ్యాజిలిన్, చర్మ క్రీములు రాసుకోవాలి. చలికి పెదాలు పగిలి రక్తం కారకుండా పెదాలకు వ్యాజిలిన్, లిప్‌బామ్ రాసుకోవాలి.



చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

చిన్న పిల్లలు, వృద్ధులపై చలి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో చిన్నారులకు జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పిల్లల్లో నూమోనియా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. చలి నుంచి రక్షణ కోసం వెచ్చటి దుస్తులను (స్వెటర్లు) తొడగాలి, వేడినీటితో స్నానం చేయించాలి. ఇంటి సరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. చలికాలంలో ప్రయాణాలు తగ్గించుకోవడం మంచిది.

ఉన్ని దుస్తులు ధరించాలి..

చలికాలంలో ఉదయం, రాత్రి వేళల్లో పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఉన్ని దుస్తులు ధరించాలి. బైక్‌పై వెళ్లేవారు చేతులకు గ్లౌజ్‌లు, మంకీ క్యాప్, కాళ్లకు షూ ధరించాలి.

ఆస్తమా, గుండె జబ్బులు ఉంటే...

చలికాలంలో ఆస్తమా ఉన్నవారు నిత్యం వాడే మందులను సిద్ధంగా ఉంచుకోవాలి. దుమ్ము, దూళి పనులకు దూరంగా ఉండాలి. చల్లని వాతావరణంలో బయట తిరగకూడదు. వైద్యుల సలహాల మేరకు మందులు వాడాలి. ఇన్‌హేలర్, నెబ్యులైజర్ అందుబాటులో ఉంచుకోవాలి. గుండె జబ్బులు ఉన్నవారు, గుండె ఆపరేషన్ చేసుకున్నవారు చలి కాలంలో వాకింగ్ చేయకూడదు. చలిలో ఎక్కువగా తిరిగితే గుండెకు సంబంధించిన సమస్యలు వస్తాయి. బీపీ, షుగర్ ఉన్నవారు కూడ జాగ్రత్తలు పాటిస్తే మంచిది.

నిమోనియా సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

చలికాలంలో పిల్లలలో నిమోనియా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు చలి ప్రభావానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్న పిల్లలు, వృద్ధులు చలిలో బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. గోరు వెచ్చని నీటిని తాగాలి. చల్లని పదార్థాలకు వీలైనంత దూరంగా ఉండాలి. ఉన్ని దుస్తులను ధరించాలి. ఉదయం సాయంత్రం వేళలో బయట తిరగకపోవడం మంచిది.

-డాక్టర్ ప్రియాంక, పీహెచ్‌సీ ఇన్‌చార్జి వైద్యురాలు

రాష్ట్రస్థాయి క్రీడలకు

దుబ్బాక విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దుబ్బాక విద్యార్థులు

దుబ్బాక/మిరుదొడ్డి, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): దుబ్బాక సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుజాత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యార్థులు కిరణ్ కబడ్డీ, చెస్‌లో హర్షవర్ధన్, అథ్లెటిక్‌లో అరవింద్, షాట్‌పుట్‌లో నరీలు ఎంపికైనట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడల్లో వారు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను, పీఈటీ మహేష్‌ను ఉపాధ్యాయులు అభినందించారు. మిరుదొడ్డి ఆదర్శ పాఠశాల విద్యార్థిని రిచా అండర్ 19 హ్యాండ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. విద్యార్థినిని ప్రిన్సిపాల్ అర్చనప్రియదర్శిని, పీఈటీ దేవరాజు అభినందించారు.

పొడిచన్‌పల్లి నుంచీ..

పాపన్నపేట, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్‌పల్లి పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు మండల విద్యాధికారి ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. సంగారెడ్డిలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో నవ్యశ్రీ ప్రతిభ చూపి ఖమ్మంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. హుస్నాబాద్‌లో జరిగిన మెదక్ ఉమ్మడి జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ సెలక్షన్స్‌లో వంశీ, అక్షయ ఉత్తమ ప్రతిభ కనబరిచి సిద్దిపేట జిల్లాలో జరుగబోయే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.

స్వయం ఉపాధి కోర్సుల విస్తరణ

● ఆసక్తి గల ఇన్‌స్ట్రక్టర్‌లు దరఖాస్తు చేసుకోవాలి
● సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి



భవనాన్ని పరిశీలిస్తున్న సెట్విన్ కార్పొరేషన్ ఎండీ వేణుగోపాల్‌రెడ్డి, చైర్మన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగ యువత కోసం సెట్విన్ ఆధ్వర్యంలో కల్పిస్తున్న ఉపాధి కల్పన కోర్సులను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తున్నామని సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ పరిధిలోని స్వయం ఉపాధి భవనాన్ని సెట్విన్ కార్పొరేషన్ ఎండీ వేణుగోపాల్‌రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సెట్విన్ ఆధ్వర్యంలో 23 స్వయం ఉపాధి కోర్సుల కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణను ఇస్తున్నామన్నారు. త్వరలో మరో ఐదు జిల్లాలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 17న జడ్చర్ల, 25న జహీరాబాద్‌లో సెంటర్‌లను ప్రారంభించనున్నామని పేర్కొన్నారు. ఐదు రకాల కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నామని, అందుకోసం ఐదుగురు ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించనున్నామని వివరించారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్న వారు దరఖాస్తులను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని వారు సూచించారు. జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసే శిక్షణ కేంద్రంలో బ్యూటీషియన్, ఫ్యాషన్‌డిజైన్, కంప్యూటర్, ఆర్‌అండ్ ఏసీ, మొబైల్ సర్వీసింగ్, సీసీ కెమెరాలకు సంబంధించి కోర్సులను ప్రవేశపెడుతామన్నారు. జహీరాబాద్ ప్రాంతం ఇండస్ట్రీయల్ హబ్‌గా మారనున్నందున అదనంగా కోర్సులను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. వారి వెంట నాయకులు గుండారెడ్డి తదితరులు ఉన్నారు.

కులగణనను పకడ్బందీగా నిర్వహించాలి

సంగారెడ్డి ట్రైనీ కలెక్టర్ మనోజ్

జోగిపేట, నవంబరు7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కులగణనను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్యూమరేటర్లను ట్రైనీ కలెక్టర్ మనోజ్ ఆదేశించారు. గురువారం ఆయన మండలంలోని డాకూరు గ్రామంలో కొనసాగుతున్న కులగణన సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ప్రతీ ఇంటికీ వెళ్లి ఆయా ఇళ్లలోని ప్రతీ వ్యక్తి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. చాలామంది గ్రామీణులకు కులగణనపై అవగాహన ఉండకపోవచ్చని, ఈనేపథ్యంలో తగినంత సమయం తీసుకుని వివరించి, సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఇది భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమమైనందున, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆషామాషీగా తీసుకోవద్దని, కాలక్షేపంగా పని చేయొద్దని ఆదేశించారు. సూపర్‌వైజర్లు, మండల ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి గీత, ఎంపీడీవో రాజేశ్, ఎంపీవో అశోక్, పంచాయతీ కార్యదర్శి నర్సింహగౌడ్ తదితరులున్నారు.

సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

నారాయణఖేడ్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): నారాయణఖేడ్ మండలం నాన్యానాయక్ తండాలో గురువారం సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. అఖిల భారత సాధు సంతుల రాష్ట్ర ప్రతినిధి, కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహరాజ్, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, బంజారా సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.

బొడిగరాళ్ల మొరం.. నాసిరకం మట్టి

● ఎన్‌హెచ్161బీ విస్తరణలో నాణ్యతకు తిలోదకాలు
● కొరవడిన అధికారుల పర్యవేక్షణ



బొడిగ రాళ్లతో చదును చేసిన రోడ్డు, తవ్విన చోట నల్లమట్టి



నారాయణఖేడ్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అకోలా-హైదరాబాద్ 161 జాతీయ రహదారిపైగల నిజాంపేట నుంచి నారాయణఖేడ్‌మీదుగా బీదర్ వరకు ప్రభుత్వం 161బీ జాతీయ రహదారి నిర్మాణం చేపడుతున్నది. రూ.518కోట్ల వ్యయంతో దాదాపు 46 కిలోమీటర్ల రోడ్డును జాతీయ రహదారిగా మార్చుతున్నారు. ఆరు నెలల క్రితం పనులు ప్రారంభంకాగా, ప్రస్తుతం ఫుల్‌కూర్తి నుంచి మనూరు మీదుగా నారాయణఖేడ్ వరకు విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అవసరాన్ని బట్టి రోడ్డుకు ఇరువైపులా 2 నుంచి 6 పీట్ల వరకు తవ్వించి మొరంతో లెవలింగ్ పనులు చేపడుతున్నారు. ఇక్కడ అసలే నల్లమట్టి భూములు.. ఏ మాత్రం వర్షం కురిసినా కుంగిపోతుంటాయి. ఈ నేపథ్యంలో నాణ్యమైన మెటీరియల్‌ను వాడాల్సిన కాంట్రాక్టర్లు బొడిగ రాళ్లు, నాసిరకమైన మట్టిని వినియోగిస్తుండడంపై ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై నేషనల్ హైవే డిప్యూటీ ఈఈ రామక్రిష్ణను సంప్రదించగా రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత లోపిస్తే సహించబోమన్నారు. 75 ఎంఎంకు మించి రాళ్లు ఉంటే తొలగింపజేస్తామని, క్వాలిటీ అథారిటీ అధికారులతో తనిఖీలు చేయించి చర్యలు చేపడుతామన్నారు. రోడ్డు నిర్మాణం తరువాత ఐదేళ్ల వరకు నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్‌దేనని తెలిపారు.



ఖేడ్- బీదర్ జాతీయ రహదారి విస్తరణకు వినియోగిస్తున్న బొడిగ రాళ్ల మొరం

మద్యం మత్తులో యాసిడ్ తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



ర్యాకల చంద్రాగౌడ్ (ఫైల్)

మనోహరాబాద్, నవంబరు7 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో యాసిడ్ తాగిన వ్యక్తి చికిత్సపొందుతూ మృతి చెందిన ఘటన మండల పరిధిలో గురువారం చోటుచేసుకున్నది. ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. జీడిపల్లి గ్రామానికి చెందిన ర్యాకల చంద్రాగౌడ్(63) గ్రామ శివారులోని ప్రైవేటు పరిశ్రమలో సెక్యూరిటీగా పని చేస్తున్నాడు. మంగళవారం ఇంటికి తాగి వచ్చిన చంద్రాగౌడ్ మద్యం మత్తులో బాత్‌రూంలో ఉన్న యాసిడ్‌ను తాగాడు. వాంతులు చేసుకోవడంతో కుటుంబీకులు గమనించి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి, అక్కడి నుంచి హైదారాబాద్ ఈఎస్ఐ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం సాయత్రం చని పోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గురువారం బంధువు కృష్ణ కాంత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రిన్సిపాల్ దుర్మరణం



అర్చన (ఫైల్)

మునిపల్లి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా గ్రామంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.అర్చన(36) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకున్నది. మునిపల్లి ఎస్ఐ రాజేష్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహెచ్ఈఎల్ ప్రాంతానికి చెందిన సి.అర్చన స్థానిక మహిళ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రోజు మాదిరిగానే ప్రిన్సిపాల్ అర్చన బుధవారం బీహెచ్ఈఎల్ నుంచి తన కారులో కళాశాలకు వచ్చి విధులు ముగించుకుని అదే రోజు సాయంత్రం తన కారులో తోటి ఉద్యోగిని వీణ(35)తో కలిసి బీహెచ్ఈఎల్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో ప్రిన్సిపాల్ అర్చన, సహచర ఉద్యోగిని వీణ తీవ్ర గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న కళాశాల సిబ్బంది గాయాలపాలైన అర్చన, వీణను మెరుగైన చికిత్స నిమిత్తం సదాశివపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో ఆసుపత్రి వర్గాల సూచన మేరకు ప్రిన్సిపాల్ అర్చనను హైదరాబాద్ లింగంపల్లిలోని మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ప్రిన్సిపాల్ అర్చన గురువారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు. మృతురాలు ప్రిన్సిపాల్ అర్చన భర్త ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు..

మిరుదొడ్డి, నవంబరు 7(ఆంధ్రజ్యోతి) : ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన గురువారం మిరుదొడ్డిలో చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిరుదొడ్డికి చెందిన కనకారాజు(40) పని నిమిత్తం అల్వాల్ గ్రామానికి బైక్‌పై వెళుతుండగా మిరుదొడ్డి చెరువుకట్ట వద్ద అదుపుతప్పి కిందపడ్డాడు. స్థానికులు కనకరాజును కాపాడే ప్రయత్నం చేసినా అప్పటికే మృతిచెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును చేస్తున్నట్టు తెలిపారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ

● మహిళకు తీవ్రగాయాలు

కొండపాక, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన కొండపాక శివారులోని వేద స్కూల్ సమీపంలో గురువారం సాయంత్రం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపాక మండలం సిరిసనగండ్లకు చెందిన సముద్రాల ఆంజనేయులు, రేణుక భార్యాభర్తలు. వారు విశ్వనాథపల్లిలో కూలీ పని ముగించుకుని తిరిగి కొండపాక మీదుగా గ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో రాజీవ్ రహదారి నుంచి కొండపాక వైపు అతివేగంగా వెళ్తున్న లారీ ఢీ కొట్టి ఆగకుండా వెళ్లిపోయింది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్నవారు కింద పడడంతో రేణుకకు బలమైన గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అక్కడికి చేరుకుని ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రేణుక పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

26లోపు ఫీజు చెల్లించాలి

సంగారెడ్డి అర్బన్, నవంబరు 7(ఆంధ్ర జ్యోతి) : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజును ఈ నెల 26వ తేదీలోపు చెల్లించాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల, కేజీబీవీ తదితర అన్ని రెసిడెన్షియల్ విద్యార్థులు గడువులోగా చెల్లించాలన్నారు. అపరాధ రుసుముతో డిసెంబరు 27వ తేదీ ఫీజు వరకు చెల్లించవచ్చన్నారు.

11న పీఎం నేషనల్ అప్రెంటీస్ మేళా

సంగారెడ్డి అర్బన్, నవంబరు 7(ఆంధ్ర జ్యోతి) : సంగారెడ్డిలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 11 వ తేదీన ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఓడీఎఫ్, బీడీఎల్, బీహెచ్ఈఎల్ తదితర ప్రైవేట్ కంపెనీలు మేళాలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

కాలుష్యంపై ఫిర్యాదు

జిన్నారం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): గడ్డపోతారం పారిశ్రామిక వాడ శివారులోని రాంకీ వేస్ట్ మేనేజ్‌మెంటు ప్లాంటు వెలువడుతున్న జల, వాయు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గడ్డపోతారం వాసులు అన్నారు. ఈ మేరకు గురువారం సనత్‌నగర్ పీసీబీ కేంద్ర కార్యాలయానికి గడ్డపోతారానికి చెందిన నాయకులు బాలయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, నాగరాజు తదితరులు వెళ్లి ఫిర్యాదు చేశారు.

10 నుంచి క్రీడాపోటీలు

నారాయణఖేడ్, నవంబరు 7(ఆంధ్ర జ్యోతి): సాంఘీక సంక్షేమ గురుకులాల విద్యార్థులకు ఈనెల 10 నుంచి 14వ తేదివరకు ఖేడ్‌లో బాలురకు, ఆందోలులో బాలికలకు జోనల్ స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు సాంఘీకసంక్షేమ గురుకులాల రాష్ట్ర అధికారి, క్రీడా పోటీల ఇంచార్జి బీమయ్య తెలిపారు. గురువారం ఆయన ఖేడ్ శివార్లలోని సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మైదానంలో క్రీడాపోటీల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.

బహుమతుల ప్రదానం

మెదక్ అర్బన్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో వాలీబాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు జరిగాయి. ముగింపు సమావేశానికి డీఈవో రాధాకిషన్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడకారులకు బహుమతులను అందజేశారు.

యువకుడి ఆత్మహత్య

నారాయణఖేడ్, నవంబరు 7(ఆంధ్ర జ్యోతి): యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివివరాలు ఇలా ఉన్నాయి. మండలపరిధిలోని పీర్లతండాకు చెందిన వడిత్యా విఠల్‌నాయక్(30)కు కుటుంబీకులతో సహతన ఎద్దుల బండితో వలస వెళ్లి చెరకు నరికి, బండిని తోలుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఎద్దులు, బండిని విక్రయించాడు. దీంతో కుటుంబాన్ని పోషించుకునేది ఎలా అని మదనపడి తండాశివారులోని చింత చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు దర్యాప్తులో ఉంది.

విద్యుత్ స్తంభాలను ఢీకొన్న కలప లారీ

శివ్వంపేట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కలప లోడుతో వస్తున్న లారీ విద్యుత్ స్తంభాలను ఢీ కొనడంతో అవి విరిగి పంట పొలంలో బోరుపై పడడంతో వైర్లు తెగిపడ్డాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఎంహెచ్ 34 జెడ్ 5322 నెంబర్ గల లారీలో బుధవారం రాత్రి వెల్దుర్తి నుంచి పోతులబొగుడ మీదుగా ఉసిరిక పల్లి వైపు వస్తున్నది. బీమ్లా తాండ పంచాయతీ పరిధిలో శంకర్ తాండ ప్రాథమిక పాఠశాల సమీపంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో రెండు విద్యుత్ స్తంభాలను బలంగా ఢీకొనడంతో అవి విరిగి బోరుపై పడడంతో వైర్లు తెగి రోడ్డు మీద పడ్డాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



PUBLIC NOTICE

The General Public is hereby inform that **Sri. Shaik Rasheed S/o. Shaik Chand,** AGE 52 YEARS, OCCUPATION: BUSINESS, R/O. H.NO:4-1-39, Rajampet, Sangareddy Town, Mandal & District, TELANGANA STATE,. My Client M/s SHRIRAM FINANCE LTD. Sanga Reddy Branch, Sanga Reddy Dist with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the Open Plot, dismantle (New) H.No.4-1-72/2/A/1 (Old) H.No.4-1-72/2 admeasuring 200 Sq. yards Situated at Rajampet, Sangareddy Town, Mandal & District, and bounded by :- North :- House of Anisa Begum, South :-House of Madhu, East :- Well, West:-C.C. Road. Institution if having objections, claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (5) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- Aravind Kulkarani, Advocate, Sangareddy.
Ph: 8498832643

PUBLIC NOTICE

The General Public is hereby inform that **Smt.PURAMU NIRMALA, W/O. PURAMU SHEKAR,** AGE 48 YEARS, OCCUPATION: BUSINESS, R/O. H.NO: 12-15-230, MANIKESHWARI NAGAR, CAMPUS, SECUNDRABAD, HYDRABAD DIST, TELANGANA STATE,. My Client M/s SHRIRAM FINANCE LTD., SANGAREDDY Branch, SANGAREDDY DIST with a Requesting to advance of Loan by Mortgaging his Property.

DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.

All that the R C C House Open Place Bearing G.P.No. 1-62/2, Total Area 1424.6 Sq. Feet OR 158.28 Sq. Yards R C C House Built Up Area 480.00 Sq Feet Or 53.34 Sq. Yards in Total Area 211.56 Sq. Yards Situated At Appajipally Village And G.P. Alladurg Mandal, Medak District, Telangana State, bounded by :-North:- House Of Kammari Praveen, South:- House Of Vadla Papaiah, East:-G.P Road. West:-House Of Gandali Durgaiah Institution if having objections, claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within (5) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

Sd/- Aravind Kulkarani Advocate, Sangareddy.
Ph: 8498832643

వృథాగా..

తాగునీరు రోడ్డుపాలు



సుల్తాన్‌పూర్ నుంచి శేరిరాంరెడ్డిగూడెం వెళ్లే రోడ్డుపై మంజీర పైప్‌లైన్ లీకేజీతో ఏర్పడిన గుంతలు

- పైప్‌లైన్ లీకేజీతో పొలాలకు జలాలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

పుల్‌కల్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): తాగునీరు వృథాగా పోతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. చౌటకూర్ మండలంలోని శేరిరాంరెడ్డిగూడెం గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఊరి బయట తాగునీటి ట్యాంకును నిర్మించారు. మిషన్ భగీరథ చక్రియాల తాగునీటి పథకం ద్వారా ఈ గ్రామానికి మంజీర జలాలు సరఫరా అవుతున్నాయి. వీటితో ప్రతీ రోజు ఈ ట్యాంకును నింపుతున్నారు. ట్యాంకు నిండిన అనంతరం సరఫరాను నిలిపివేయాలి. కానీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, మిషన్ భగీరథ తాగునీటి సరఫరా సిబ్బంది పర్యవేక్షణ కొరవడడంతో మంజీర జలాలు వృథాగా పోతున్నాయి. కేవలం రెండు గంటల వ్యవధిలో నిండే ఈ ట్యాంకులోకి రేయింబవళ్లు నీటిని నింపుతుండటతో ట్యాంకు పరిసరాలు బురదమయంగా మారాయి.

మంజీర పైపులైన్ లీకై..

సుల్తాన్‌పూర్ నుంచి శేరిరాంరెడ్డిగూడెం వెళ్లే రోడ్డు పక్కన గల మంజీర పైప్‌లైన్ లీకేజీ కావడంతో జలాలు వ్యవసాయ పొలాలకు పారుతున్నాయి. పైప్‌లైన్ లీకేజీ కారణంగా రోడ్డు పూర్తిగా ధ్వంసమై గొయ్యిలు ఏర్పడ్డాయి. రాత్రి వేళలో ఈ రహదారి వెంట వెళ్తున్న ఉప్పరిగూడెం, బొమ్మారెడ్డిగూడెం, బద్రిగూడెం, శేరిరాంరెడ్డిగూడెం తదితర గ్రామాల ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శుద్ధి చేసిన మంజీర జలాలు వృథాగా పోకుండా అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



శేరిరాంరెడ్డిగూడెంలో ట్యాంకు నిండి వృథాగా పోతున్న తాగునీరు

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

మెదక్ అర్బన్, నవంబరు7(ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ వంద శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పేర్కొన్నారు. గురువారం మెదక్ మండల పరిధిలోని రాయిన్‌పల్లి చెరువులో 1.40 లక్షల చేప పిల్లలను వదిలారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లాలోని పోచారం రిజర్వాయర్, హల్దీ ప్రాజెక్టులతో పాటు 82 చెరువుల్లో 2024-20 సంవత్సరానికి 66.21 లక్షల పిల్లల విడుదలకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అలాగే మండల పరిధిలోని మాచవరంలో సర్వేను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం, ఫిషర్‌మెన్ కో ఆపరేటివ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు రాంకిష్టయ్య, డైరెక్టర్ గడప దేవేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాయిన్‌పల్లి చెరువులో చేప పిల్లలను వదులుతున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

పాపన్నపేట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం ఆయన మొదట ఏడు పాయల దుర్గమ్మ ను దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. తాత్కాలిక ఏర్పాటు చేసుకున్న దుకాణందారులను ఆలయ ఈవో ఇబ్బందులు పెడుతున్నారని వారు ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని ఈవోకు సూచన తెలియజేశారు. అనంతరం పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అంతకు ముందు లక్ష్మీనగర్‌లో లబ్ధిదారులకు రైతు బీమా చెక్కును అందజేశారు. ఆయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్ అప్ప, శ్రీకాంత్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, గౌస్, పార్శ నర్సింహులు తదితరులు ఉన్నారు.



నాగల్‌గిద్ద మండలం ఔదత్‌పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కులగణన పకడ్బందీగా చేపట్టాలి

- ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నాగల్‌గిద్ద, నవంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పకడ్బందీగా నిర్వహించాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండలపరిధిలోని ఔదత్‌పూర్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబాల సర్వేను ఆయన స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన జరిగే ఈ సర్వేలో పార్టీనాయకులు ప్రత్యేకంగా పాల్గొని రాష్ట్రంలోనే నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని రోల్‌మోడల్ నిలుపాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే సర్వేకు సంబంధించిన పత్రాలను ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా, పూలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్వర్‌రావు, ఏవో ప్రవీణ్‌చారి, కాంగ్రెస్ పార్టీనాయకులు గుండేరావుపాటిల్, అంబాజీ, సంతోష్, అమ్రేష్, అనిల్‌పటేల్, సచిన్‌పటేల్, రహీం, పండరి, నర్సింగ్‌రావు, సంజుపటేల్, తదితరులుపాల్గొన్నారు.

నిరుద్యోగుల ఉపాధికల్పనకు కృషి

- సంగారెడ్డి జిల్లా డీఆర్‌డీవో పీడీ. జ్యోతి

జహీరాబాద్, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగ యువతను దృష్టిలో పెట్టుకుని ఉపాధికల్పన దిశగ కృషిచేస్తున్నామని సంగారెడ్డి జిల్లా డీఆర్‌డీవో పీడీ జ్యోతి పేర్కొన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిరుద్యోగ యువతకోసం జాబ్‌మేళాను నిర్వహించారు. సుమారు 200 మంది యువతి, యువకులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అనంతరం కోత్తూర్(బి)గ్రామంలో మహిళాసంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే క్యాంటిన్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఎం కొమురయ్య, జాబ్‌రిసోర్స్ అధికారి భవాని, జేఆర్‌పీలు అరుణజ్యోతి, నర్సింహులు, ఏపీఎం శివకుమార్, అధికారులు, యువత తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలి

- డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ రావు

చేగుంట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సమాజం ప్రగతి పథంలో నడవడానికి మహిళల భాగస్వామ్యం కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. చేగుంట మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్పోర్ట్స్ పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో బాగంగా మొక్కలు నాటి పెంచే కార్యక్రమాన్ని గురువారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించారు.



పాఠశాలలో మొక్కలు నాటుతున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్‌రావు

సమస్యలు లేకుండా ధాన్యం సేకరించాలి

- అదనపు కలెక్టర్ మాధురి

జిన్నారం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ మాధురి అన్నారు. గురువారం జిన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. తహసీల్దార్ భిక్షపతి, ఆర్ఐ జయప్రకాష్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.



క్రేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

న్యాయ విషయాలపై అవగాహన ఉండాలి

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్

సంగారెడ్డి అర్బన్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి) : న్యాయ విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్ సూచించారు. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, పిల్లలు, మహిళలు, ఖైదీలకు ఉచితంగా న్యాయ సహాయాన్ని అందిస్తామని తెలిపారు. అందుకోసం 15100 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలన్నారు. విద్యార్థులు సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, అధికారులు డా.సదయ కుమార్, జోత్స్న, సుమతి, మిధున్, వాణి, అనురాధ పాల్గొన్నారు.

నర్సంపల్లిలో వరి పంట పరిశీలన

చేగుంట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నార్సింగి మండలంలోని నర్సంపల్లి గ్రామంలో గురువారం ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకుడు రాజు నారాయణ వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగి మండలంలో వానకాలం రైతులు కొనుగోలు కేంద్రాలల్లోనే ధాన్యం అమ్ముకొని గిట్టు బాటు ధర పొందలన్నారు.ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి యాదగిరి, సహాయ వ్యవసాయ విస్తీరణాధికారి విజృంభణ, దివ్య ఉన్నారు.



పంటను పరిశీలిస్తున్న అధికారులు

వ్యక్తికి రిమాండ్

మనోహరాబాద్, నవంబరు (ఆంధ జ్యోతి)7: విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వ్యక్తిని రిమాండ్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామానికి చెందిన సంపతి శ్రవణ్ కుమార్ (35) గతంలో అనుమతులు లేకుండా ఇంటికి విద్యుత్ వాడుతుండగా అధికారులు పట్టుకుని కేసు నమోదు చేయించారు. ఈ విషయంలో కోర్టు సమాన్లు పంపిన హాజరు కాకపోవడంతో నాన్‌బెయిలబుల్ వారెంట్ ఇచ్చింది. విద్యుత్ అధికారులు రెండవ సారి గురువారం దాడి చేయగా మళ్లీ అనుమతులు లేకుండా కరెంట్ వాడుతున్నాడు. దీంతో అతడిని కోర్టు ఎదుట హాజరుపరచగా మొదటి సెషన్స్ జడ్జి 15 రోజులు రిమాండ్‌కు తరలించినట్లు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, విజిలెన్స్ బృందం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళ్ళకల్ ఏఈ కృష్ణ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

రెండు రోజుల్లో 1.43 లక్షల ఇళ్లకు స్టిక్కర్లు

5వ పేజీ తరువాయి

ఇళ్లకు వచ్చే సమయంలో రేషన్, ఆధార్ కార్డులు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

సర్వే ఈ విధంగా...

జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,21,614 కుటుంబాలు ఉన్నాయి. ఎన్యుమరేషన్ బ్లాకులుగా 1,571 ఇళ్లను విభజించినట్లు జిల్లా ప్రణాళికా శాఖ తెలిపింది. మొత్తం సర్వే పూర్తి చేయడానికి 1,724 మంది ఎన్యుమరేటర్లు, వారిపై పర్యవేక్షణకు 186 మంది సూపర్‌వైజర్లను నియమించారు. ఈ సర్వేపై ఫిర్యాదులు చేయడానికి బీసీ-బీ జాబితాలో 84 కులాలకు కోడ్‌లను కేటాయించారు. జిల్లాలో పలు కుటుంబాలు తమ స్వ గ్రామాలను వదిలి ఉపాధి, చదువు, ఉద్యోగం, వ్యాపారాలు చేసుకుంటున్న వారు ఎక్కడ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలో స్పష్టత కొరవడిందని పలువురు వాపోతున్నారు. ఐతే ఆధార్ కార్డులో ఉన్న చిరునామా ప్రకారమే వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉందని ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. ఇంకా ప్రణాళికా శాఖ అధికారులు ఈ విషయంపై స్పష్టత ఇవ్వలేదు.

ముగిసిన హాకీ టోర్నమెంట్



విజేత జట్టుతో డీఈవో వెంకటేశ్వర్లు, డా.కృష్ణమూర్తి తదితరులు

సంగారెడ్డి అర్బన్, నవంబరు 7(ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో(అండర్-17) గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ గురువారం ముగిసింది. ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అమూల్యమ్మ పర్యవేక్షణలో మూడు రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన టోర్నమెంట్‌లో చివరి రోజు మొదటి స్థానంలో అదిలాబాద్, రెండవ స్థానంలో నల్గొండ, మూడవ స్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా జట్లు విజయం సాధించాయి. డీఈవో వెంకటేశ్వర్లు, లింగా ఫౌండేషన్ డైరెక్టర్ ఉషారాణి చేతుల మీదుగా ట్రోఫీ, బహుమతులు అందజేశారు.అదేవిధంగా సంగారెడ్డిలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగే జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ అవార్డుల ప్రదర్శనపై గురువారం ఆయన సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు.

అద్దె భవనాల్లో హాస్టళ్లు.. ఆన్‌లైన్‌లో తరగతులు!!

5వ పేజీ తరువాయి

కల్పించారు. గతేడాది వచ్చిన రెండో బ్యాచ్‌కు కూడా అద్దె భవనాల్లోనే వసతి కల్పించారు. తాజాగా మూడో బ్యాచ్ వైద్య విద్యార్థులు వచ్చినా ఇంకా సొంత భవనాలు నిర్మించకపోవడంతో విద్యానగర్‌లోని ఓ అద్దె భవనంలో మహిళా హాస్టల్, మెడికల్ కాలేజీ తాత్కాలిక పరిపాలన భవనం రెండు, మూడో అంతస్తుల్లో పురుషుల హాస్టల్ తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఆ భవనంలో వసతుల కల్పనకు కలెక్టర్ రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. రెండేళ్లైనా హాస్టల్ భవనాలు సిద్ధం కాకపోవడంతో అద్దె భవనాలకు ప్రతి నెలా రూ.3.40 లక్షలు చెల్లిస్తున్నారు.

అందుబాటులో ఒకే బ్లాక్

తొలి విడతలో రూ.30 కోట్లతో ఓ బ్లాక్ భవనాలు నిర్మించారు. మొదటి, రెండో సవంత్సరం ఎంబీబీఎస్ తరగతులు అదే భవనంలో కొనసాగిస్తున్నారు. తాజాగా మూడో ఏడాది అడ్మిషన్ పొందిన మెడికోలకు తరగతుల నిర్వహణకు భవనాలు అందుబాటులో లేక ఆన్‌లైన్‌లోనే తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలుస్తున్నది.

గడువు పొడిగించినా పూర్తికాని పనులు

రెండో విడతలో రూ.142 కోట్లతో మెయిన్ బ్లాక్, బాలుర, బాలికల హాస్టల్స్ కిచెన్ బ్లాక్, స్టాఫ్ క్వార్టర్స్, పీజీ రెసిడెన్స్, మార్చురీ తదితర భవన నిర్మాణ పనులు చేపట్టారు. 2023 అక్టోబరు నాటికి పనులు పూర్తి చేయాల్సి ఉన్నా పూర్తి చేయలేదు. గడువును 2024 జూన్ వరకు పొడిగించారు. అయినా పనులు అసంపూర్తిగానే ఉండడంతో మళ్లీ అగ్రిమెంట్ గడువును ఈ ఏడాది డిసెంబర్ వరకు పొడిగించారు. ఆయా భవన నిర్మాణ పనులు దాదాపు తది దశకు చేరాయి. పేయింటింగ్స్, ఎలక్ట్రిసిటీ తదితర పనులు చేయాల్సి ఉన్నది.

బిల్లులిస్తే రెండు నెలల్లో అప్పగింత

రెండో విడతలో రూ.142 కోట్లతో చేపట్టిన పనుల్లో ఇప్పటి వరకు రూ.90 కోట్ల పనిపూర్తయింది. ఇందులో రూ.38 కోట్లు మాత్రమే కాంట్రాక్టర్‌కు చెల్లించినట్టు తెలుస్తున్నది. ఇంకా రూ.52 కోట్ల నిధులు కాంట్రాక్టర్‌కు సర్కారు చెల్లించాల్సి ఉన్నది. పెద్దమొత్తంలో డబ్బులు రావాల్సి ఉన్న నేపథ్యంలో కాంట్రాక్టర్ పనులు నిలిపేశాడు. ఎంతోకొంత బిల్లులు చెల్లిస్తేనే మళ్లీ పనులు మొదలు పెడతానని పనులు చేపడుతున్న ఆర్‌అండ్‌బీ శాఖకు కాంట్రాక్టర్ తేల్చిచెప్పినట్టు తెలిసింది. బిల్లులిస్తే రెండు నెలల్లో భవనాలు అప్పగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అసంపూర్తి భవనాలతో తాజా ఎంబీబీఎస్ విద్యార్థులకు ప్రత్యక్ష తరగతులు నిర్వహించలేకపోతున్నామని కళాశాల అధికారులు తెలిపారు. బిల్లుల మంజూరు విషయమై ఇటీవల ఆర్‌అండ్‌బీ అధికారులు పలుమార్లు జిల్లాకు చెందిన ఆర్థికశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ దృష్టికి తీసుకెళ్లినట్టు అధికారవర్గాలు తెలిపాయి.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ



సిబ్బందితో మాట్లాడుతున్న డీసీపీ పి.వినీత్

రామచంద్రపురం, నవంబరు 7: (ఆంధ్ర జ్యోతి): రామచంద్రపురం పోలీస్‌స్టేషన్‌ను గురువారం మాదాపూర్ జోన్ డీసీపీ డాక్టర్.పి.వినీత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ పోలీస్‌స్టేషన్‌లోని నేర సంబంధిత రికార్డులను పరిశీలించారు. శాంతి భద్రతల పర్యవేక్షణ, నేర నియంత్రణలో పోలీస్ అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై డీసీపీ ఆరా తీశారు. రౌడీలు, అనుమానిత వ్యక్తులను నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యల పట్ల డీసీపీ వినీత్ పలు సూచనలు, సలహాలు చేశారు.

రైల్వే గేటు మూసివేస్తే సహించేది లేదు

- రైల్వే అధికారులతో నాగిరెడ్డిపల్లి రైతులు



రైల్వే అధికారులతో మాట్లాడుతున్న రైతులు

కోహీర్, నవంబరు 7:(ఆంధ్రజ్యోతి) కోహీర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులో గల 20 నెంబర్ రైల్వే గేట్‌ను మూసివేస్తే ఊరుకునేది లేదని కోహీర్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు రైల్వే అధికారులకు హెచ్చరించారు. ఆ గేటును మూసివేసి అండర్ బ్రిడ్జి నిర్మిస్తామని రైల్వే అధికారులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో మండల తహసీల్దార్ బాలశంకర్, గిర్ధవార్ సత్యనారాయణ గురువారం అక్కడికి చేరుకుని పరిసర రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. చాలామంది భూములు రైల్వే గేటుకు అవతలి వైపు ఉండడమే కాకుండా, పలు గ్రామాలకు వెళ్లేందుకు అనుకూలంగా ఉన్న మార్గం ఇదేన,ఇ అండర్ బ్రిడ్జి నిర్మిస్తే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. అవసరమైతే రైల్వే వంతెన నిర్మించాలన్నారు ఈనెల 12వ తేదీన గ్రామంలోని గ్రామపంచాయతీ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని రైల్వే అధికారులకు తహసిల్దార్ సూచించారు.

సమగ్ర సర్వే పరిశీలన

కోహీర్/జహీరాబాద్, నవంబరు7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం కోహీర్, జహీరాబాద్ మండలాల్లోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలు సేకరించాలన్నారు. ఎన్యూరేటర్లకు ప్రజలు సహకరించి పూర్తి వివరాలను తెలియజేయాలన్నారు. సర్వే సమయంలో ఏమైన ఇబ్బందులుంటే ఉన్నతాధికారులను సంప్రదించి సందేహాలను నివృత్తిచేసుకోవాలని సూచించారు.

- పెద్దశంకరంపేట,నవంబరు 7(ఆంధ్రజ్యోతి): పెద్దశంకరంపేటలోని పలు గృహాల్లో సర్వే చేస్తున్న తీరును మెదక్‌జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ప్రతి ఒక్కరూ సమగ్ర సర్వేకు సంబంధించి అధికారులకు సహకరించాలన్నారు.
- రామాయంపేట, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి) :మండల పరిధి అక్కన్నపేటలో జరుగుతున్న సర్వేలో జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య పాల్గొని కుటుంబీకుల వివరాలు అడిగారు. సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.